



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 26 ఫిబ్రవరి 2026 పేజీలు 9


## కూకట్‌పల్లి అభివృద్ధికి నిధులు కేటాయించండి

### సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను కలిసిన ఎమ్మెల్యే మాధవరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, నూతన ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను కోరారు. బుధవారం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మౌలిక వసతుల పరిస్థితులు, గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనుల పురోగతి, నిలిచిపోయిన పనుల కారణాలను ఎమ్మెల్యే సమగ్రంగా వివరించారు. వర్షాకాలానికి ముందే వరద నీటి కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయడం అత్యవసరమని, ట్రాఫిక్ సమస్యల నివారణకు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సృజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. **సర్వే నంబర్ 1007లో అక్రమ నిర్మాణాలపై చర్యలు కోరుతూ వినతి..** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కూకట్ పల్లి గ్రామ సర్వే నంబర్ 1007లో కోర్టు కేసులు నమోదై స్టేటస్ కో ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మునిసిపల్ అనుమతులు లేకుండా షెడ్లు,

మిగతా 2లో

## ప్రగతి నగర్‌లో ట్యాంకర్ల అక్రమ పార్కింగ్‌పై

## కాలనీవాసుల ఆగ్రహం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ 276వ డివిజన్ పరిధిలో మోర్ సూపర్ మార్కెట్ సమీపంలోని మంజీరా ట్యాంక్ వద్ద వాటర్ ట్యాంకర్లు ఇర్రెగ్యులర్‌గా పార్కింగ్ చేయడం వల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదని, కాలనీలో రాకపోకలు కష్టంగా మారుతున్నాయని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని వాటర్ వర్క్స్ మేనేజర్‌తో పాటు ట్రాఫిక్ సీఐ దృష్టికి తీసుకెళ్లగా, ట్యాంకర్లను సీక్వెన్స్ ప్రకారం నీరు నింపుకోవాలని సూచించినట్లు తెలిసింది. అయితే రెండు రోజుల పాటు మాత్రమే నిబంధనలు పాటించి, తర్వాత మళ్లీ యథేచ్ఛగా పార్కింగ్ చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు ధర్నాలు కూడా నిర్వహించారు. ఈ విషయంపై జలమండలి ఖైరతాబాద్ మేనేజింగ్ డైరెక్టర్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా, అందుబాటులో లేకపోవడంతో సంబంధిత అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. అనంతరం అధికారుల సూచన మేరకు సైబరాబాద్ జలమండలి ఇన్‌చార్జిని కలవాలని చెప్పడంతో, బుధవారం సైబరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్‌ను కలిసి సమస్య వివరించారు. ట్యాంకర్ల పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ భద్రతను బలోపేతం చేయడమే కేంద్రం లక్ష్యం

- మావోయిస్టులు లొంగిపోవడం అభినందనీయం
- మావోయిస్టులను లేని దేశంగా తయారు చేయడమే కేంద్ర ప్రభుత్వ సిద్ధాంతం
- ప్రతిష్టాత్మక ఏఐ సెమినార్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు నిరసన తెలుపడం తప్పు
- బిజెపిలో చేరిన వారిని అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు
- దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పని ఇక అయిపోయింది
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణను కూడా మావోయిస్ట్ ముక్త్ గా చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, మన సంస్కృతి, ఐక్యత, అఖండత కోసం బిజెపి మాత్రమే భారతదేశాన్ని రక్షించగలదనే నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. బుధవారం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతా రావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువతతో పాటు వివిధ పార్టీల కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి రథసారధి ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరాం కాంతా రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి కిషోర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ పెద్దఎత్తున భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను. వివిధ పార్టీల నుంచి, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం పార్టీపై మరింత పెరుగుతున్న ప్రజా విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న సుపరిపాలనను చూసి,

మిగతా 2లో

## అభివృద్ధి పనులు



అడిక్‌మెంట్ డివిజన్‌లో సత్యానగర్ కమ్యూనిటీ హాల్ రోడ్డుపనులు జరుగుతున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్‌నేతలు , అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదిత రులు అభివృద్ధిపనులు ప్రారంభమయ్యాయి **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఇంజనీర్లకు ఆచరణాత్మక వేదిక ఎంబాజా సే ఇండియా

## ● నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీలో పోటీలు షురూ ● బగ్గీ వాహనం ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ :: ఇంజనీరింగ్ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా 'ఎంబాజా సే ఇండియా 2026' పోటీలను పంజాగుట్ట అంజని టెక్ స్టూడియోలో నిర్వహించిన మీడియా సమావేశం ద్వారా హైదరాబాదులోని నర్సాపూర్ వద్ద ఉన్న బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో జరగనున్న ఆన్-గ్రౌండ్ ఈవెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. భారత్ పెట్రోలియం 'స్పీడ్ : హై పెర్ఫార్మెన్స్ పెట్రోల్' సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ 19వ ఎడిషన్‌లో ఈ పోటీలలో ఉపయోగించే ప్రత్యేక 'బగ్గీ' వాహనాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, ఆటోమోటివ్ రంగంలో ఉపాధి అవకాశాలకు అనుసంధానం చేయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశం. ఈ జాతీయ స్థాయి పోటీ విద్యార్థులకు తరగతి గది వెలుపల ఒక అద్భుతమైన అభ్యాస వేదికను అందిస్తుంది. ఒక ఆల్-టెర్రైన్ వెహికల్ (ఏటీవీ) తయారీలో ఎదురయ్యే సవాళ్లు, రూపకల్పన, పారిశ్రామిక మెళకువలు ప్రత్యక్షంగా నేర్చుకోవడానికి ఈ పోటీ యువ ఇంజనీర్లకు ఒక గొప్ప అవకాశం. మూడు రోజుల ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థల నుంచి వచ్చే విద్యార్థి బృందాలు తమ ఆల్-టెర్రైన్ వెహికల్స్ రూపొందించడం, విశ్లేషించడం, తయారు చేయడం, రేసింగ్‌లో వాటి ప్రతిభను ప్రదర్శించడం చేయనున్నారు. ఈ పోటీలో పాల్గొనే వాహనాలను స్టాటిక్, డైనమిక్, ఎండ్యూరెన్స్ వంటి కఠినమైన పరీక్షల ద్వారా విశ్లేషిస్తారు. ఈ పోటీల ముగింపులో జరగనున్న నాలుగు గంటల 'డ్యూరబిలిటీ రన్' వాహన సామర్థ్యాన్ని, జట్టు పట్టుదలను పరీక్షించనుంది. అమెరికాలో ఎస్ఏఈ ఇంటర్నేషనల్ ద్వారా 'మినీ ఎంబాజా సే' (ఎంబాజా సే) పేరుతో ప్రారంభమైంది. ఈ పోటీలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ సవాలుగా ఎదిగింది. భారతదేశంలో బాజా సే ఇండియా 2007లో కేవలం 27 బృందాలతో, ఒకే ఒక ఇంటర్నల్ కంబషన్ (ఐసీ) ఇంజిన్ విభాగంతో ప్రారంభమైంది. నేడు ఇది దేశవ్యాప్తంగా 200కు పైగా బృందాలు పాల్గొనే బహుళ-విభాగాల మొబిలిటీ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్‌గా విస్తరించింది. మారుతున్న సుస్థిర, ఇంటెలిజెంట్ మొబిలిటీ పరిష్కారాలకు అనుగుణంగా ఈ పోటీ ఇప్పుడు నాలుగు ప్రధాన విభాగాలలో జరుగుతోంది. ఎంబాజా సే (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్), ఈబాజా సే (ఎలక్ట్రిక్), హెచ్ బాజా సే (హైడ్రోజన్/సీఎన్‌జీ), ఏబాజా సే (అటానమస్/స్వయంప్రతిపత్తి కలిగిన వాహనాలు). ఇంజిన్ల హోరు, సరికొత్త ఆవిష్కరణల మధ్య బాజా సే ఇండియా 2026 భారతీయ తదుపరి తరం ఇంజనీర్ల ప్రతిభను, పట్టుదలను, మొబిలిటీ రంగంలో అద్భుత సామర్థ్యాన్ని మరోసారి చాటి చెబుతుంది. భారతదేశంలో ఉన్న 51 ఇంజనీరింగ్ కళాశాలలు, 1600 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎంబాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రాక్టికల్ లెర్నింగ్ కోసం ఎంబాజా సే ఇండియా ఒక జాతీయ వేదికగా ఎలా ఎదిగిందో వివరించారు. పరిశ్రమలకు, విద్యా సంస్థలకు మధ్య అనుసంధానాన్ని ఈ పోటీలు ఎలా నిలిచాయో చెప్పారు. భవిష్యత్తులో మొబిలిటీ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా ఈ పోటీలు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో సాంకేతిక విద్యను ప్రోత్సహించడానికి, విద్యార్థులలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. జాతీయ ఇంజనీరింగ్ ఈవెంట్‌ను నిర్వహించడం అనేది విద్యార్థులకు ఆచరణాత్మక అభ్యాసాన్ని అందించడంలో మా నిరంతర కృషికి నిదర్శనమన్నారు. వరుసగా మూడో ఏడాది కూడా ఈ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టైటిల్ స్పాన్సర్, బీపీసీఎల్ టెరిటరీ మేనేజర్ – రిటైల్ (నిజామాబాద్) శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎంబాజా సే ఇండియాతో బీపీసీఎల్ కు ఉన్న అనుబంధం ఎనలేనిదన్నారు. ఈ పోటీలలో పరిశ్రమల భాగస్వామ్యం ఎంత కీలకమో చెప్పారు. సాంకేతిక




సవాళ్లతో పాటు వాస్తవ ప్రపంచంలో పని తీరును అర్థం చేసుకోవడంలో, భవిష్యత్తు ఇంజనీర్లను తీర్చిదిద్దడంలో ఇటువంటి వేదికలు ఎంతో సహాయపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా జేకే టైర్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ జౌరా మాట్లాడుతూ మా వ్యాపార విలువల్లో సుస్థిరత అనేది అత్యంత ముఖ్యమన్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, పర్యావరణ అనుకూల వ్యవస్థను నిర్మించడంలో విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. మా టైర్లు వాహనాల సామర్థ్యాన్ని పెంచడానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి, సుస్థిర మొబిలిటీ వ్యవస్థకు మద్దతు ఇచ్చేలా రూపొందించామని తెలిపారు. ఈ ఈవెంట్ విద్యా సంస్థలను, పరిశ్రమలను ఒక చోట చేరుస్తుందన్నారు. దీని వల్ల విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ ఇంజనీరింగ్ సవాళ్లకు అన్వయించే అవకాశం కలుగుతుందన్నారు. దీనికి మద్దతు ఇవ్వడం ద్వారా సుస్థిరత, భద్రత, ఆవిష్కరణల పట్ల అవగాహన ఉన్న భవిష్యత్తు ఇంజనీర్లను ప్రోత్సహించాలనే మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలలో వైవిధ్యం, సమగ్రత అనే అంశంపై ఎంబాజా సే ఇండియా కో-కన్వీనర్ లలిత పాత్ర మాట్లాడారు. వివిధ విభాగాలు, నేపథ్యాల నుంచి విద్యార్థులు విస్తృతంగా పాల్గొనేలా చేస్తున్న కృషిని వివరించారు. ఈ వేదిక కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సమష్టి కృషి, నాయకత్వ లక్షణాలు, అందరినీ కలుపుకుపోయే అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎంబాజా సే ఇండియా 2026 కన్వీనర్ అలీ సయ్యద్ మాట్లాడుతూ పరిశ్రమలలో విద్యార్థులకు అవకాశాలు కల్పించడంలో 'హెచ్ఆర్ మీట్' ప్రాముఖ్యతను వివరించారు. రిక్రూటర్లు నేరుగా పోటీదారులతో సంభాషించడానికి ఈ హెచ్ఆర్ మీట్ ఒక చక్కని వేదికను అందిస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల కంపెనీలు నైపుణ్యం కలిగిన అభ్యర్థులను గుర్తించవచ్చని, అదే సమయంలో విద్యార్థులకు ఆటోమోటివ్ రంగంలోని కెరీర్ అవకాశాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ ప్రొఫెసర్ & డీన్ (మెకానికల్ ఇంజనీరింగ్), ఎంబాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వీ మురళీకృష్ణ, బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వై గున్నారావు, జియం (మార్కెటింగ్) రిటైల్, ఏపి & తెలంగాణ, బీపీసీఎల్; తదితరులు పాల్గొన్నారు.

# పసి పాప మృతికి కారణమైన భూస్వామ్య పెత్తందారులపై హత్యానేరం కేసు నమోదు చేయాలి

## ● పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి ● సాహెబ్‌నగర్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పేదలపై జరిగిన దాడిలో రెండేళ్ల రెండునెలల పసి పాప ప్రాణాలు బలి కావడానికి కారణమైన భూస్వామ్య పెత్తందారులపై తక్షణమే 103 కింద హత్యానేరం కేసు నమోదు చేయాలని, పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం. చంద్రమోహన్, జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సిపిఎం హయత్‌నగర్ సర్కిల్ కమిటి ఆధ్వర్యంలో సాహెబ్‌నగర్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికి కులాల పేరున వివక్షతాపూరితంగా దాడులు కొనసాగించడం, పేదల పైన దాడులు నిర్వహించడం హేయమైన చర్య అన్నారు. రెండేళ్ల పాప చనిపోవడానికి కారణమైన వారిపై కఠినమైన కేసు బనాయించి వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరిని విడనాడి పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్త




గణేష్‌గౌడ్, ముచ్చం నరహరి, కొత్త బిక్షపతిగౌడ్, రామ్ మహేశ్వర్‌గౌడ్, కొంగరి మహేష్, కొంగరి రమేష్, పోరండ్ల నరసింహా, గంగం రాజు, బోడ ఆనంద్, శేఖర్, కొంగరి జంగయ్య, పోరండ్ల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి అభివృద్ధికి నిధులు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి :

హోటళ్లు, టిఫిన్ సెంటర్లు నిర్మిస్తున్నారని పేర్కొంటూ, కోర్టు ఉత్తర్వులు కార్పొరేషన్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక, కొందరు దళారులు ప్లాట్ల యజమానులు, వ్యాపారస్తుల వద్ద లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ కూల్చివేతలు ఆపిస్తామని మోసాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. **సీఎంసీ భవన సముదాయాల నిర్మాణానికి ముఖ్యమంత్రికి లేఖ..** నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ భవన సముదాయాల నిర్మాణం కోసం కూకట్ పల్లి జోన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు స్థలాలు లేదా హుడా ట్రక్ పార్క్ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేఖ రాశారు. కూకట్ పల్లి ప్రాంతం కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోన్‌లకు సెంటర్ పాయింట్‌గా ఉండటంతో పాటు రోడ్డు, మెట్రో, రైలు మార్గాలు సౌకర్యవంతంగా అందుబాటులో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో కార్పొరేషన్ భవనాలు నిర్మిస్తే పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనను కమిషనర్ సృజనకు కూడా ఎమ్మెల్యే వివరించినట్లు తెలిసింది.

# జాతీయ భద్రతను బలోపేతం చేయడమే కేంద్రం లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమం ఢిల్లీలో జరుగుతున్న సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిరసన తెలపడం అత్యంత సిగ్గుమాలిన చర్య. ఇది దేశ ప్రతిష్ఠను ప్రపంచం ముందు దిగజార్చే పని అని అన్నారు. అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే ఆ ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ పార్టీకి కార్యక్రమంగా మార్చుకుందన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఆ నిరసన యాదృచ్ఛికం కాదు. అది పూర్తిగా రాహుల్ గాంధీ చేయించిన సిగ్గుమాలిన చర్య. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇండీ అలయెన్స్ కూటమి భాగస్వామ్య పార్టీలు సైతం బహిరంగంగానే వ్యతిరేకించాయన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండవచ్చు. కానీ దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అవమానించేలా ప్రవర్తించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ దేశ యువతకు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కుహనా లౌకికవాదులు, కుహనా మేధావులు.. అంటే అర్బన్ నక్సల్స్.. దేశ వ్యతిరేక శక్తులుగా మారి, విద్యార్థులను దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా తయారు చేస్తున్నారు. విశ్వవిద్యాలయాలను రాజకీయ అడ్డాలుగా మార్చుతున్నారన్నారు. 'ఆపరేషన్ కగార్' తో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నక్సలైట్లు లొంగిపోతున్నారు. తెలంగాణలో కూడా టాప్ మోస్ట్ మావోయిస్టు నేతలు సరెండర్ అయ్యారు. ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు లభిస్తున్న స్పష్టమైన ఫలితం అని అన్నారు. గత 45 ఏండ్లుగా మావోయిస్టులు ప్రజలకు చేసింది హింస మాత్రమే. పోలీస్ ఇన్ఫార్మర్ల పేరుతో నిరపరాధ ప్రజలను హత్య చేయడం, బిజెపి నాయకులపై దాడులు చేయడం తప్ప వారు ప్రజల కోసం చేసింది ఏమీ లేదు. వారి ఉద్యమం భూస్వాములను కాపాడడానికే పరిమితమైంది తప్ప, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కాదన్నారు. భారత ప్రభుత్వం 2026 మార్చి 31లోపు దేశాన్ని నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తం చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్లింది. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న ఆపరేషన్ కగార్ వంటి చర్యలతో సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తుపాకులు వదిలి లొంగిపోతున్నారన్నారు. జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ప్రహార్' పేరిట దేశంలో తొలి సమగ్ర ఉగ్రవాద నిరోధక విధానాన్ని తీసుకొచ్చింది. ఉగ్రవాద హింసను నిరోధించేందుకు, దేశీయ-విదేశీ ముప్పులను ఎదుర్కొనేందుకు ఇది కీలక అడుగు అని అన్నారు. కమ్యూనిజం ప్రపంచవ్యాప్తంగా అంతమవుతోంది. చైనా లాంటి దేశాల్లోనే దాని ప్రభావం తగ్గిపోతోంది. రష్యా చీలిపోయింది. ఈ వాస్తవాన్ని అర్బన్ నక్సల్స్ గుర్తించాలన్నారు. విశ్వ విద్యాలయాల్లో పిల్లలకు చదువు చెప్పాలి గానీ, దేశద్రోహులుగా తయారుచేయకూడదు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయొద్దని హెచ్చరించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నుంచి గతంలో కార్పొరేటర్‌గా పోటీ చేసిన లంకల రమేశ్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు శివశేఖర్, వేణుగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నరేష్ కుమార్ తో పాటు న్యాయవాది శివకుమార్, వారి బృందం భారతీయ జనతా పార్టీలో చేరారు.

# కొత్తబ్రాహ్మణపల్లిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ

మాడ్గుల, మేజర్ న్యూస్ : మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గ్రామ స్తులు, పంచాయతి పాలకవర్గ సభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ దుగ్గింపూడి మల్రెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రయోజనార్థం తమ గ్రామపంచాయతిలో నూతనంగా మహిళా సమాఖ్య భవనాన్ని మంజూరుచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలుపుతున్నట్లు చెప్పారు. సమాఖ్య భవనాన్ని నాణ్యతగా, త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తెస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, వార్డుసభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో పాటు కార్యదర్శి సాయి, మహిళా గ్రూపుల సభ్యురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ విద్యార్థులకు సేవాభావంతో సహాయపడండి

### తుపాకుల జనార్ధన్ పిలుపు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇంటర్మీడి యెట్, టెన్త్ పరీక్షల సీజన్ ప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని, అవసరమైన విద్యార్థులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిం చేందుకు మానవత్వంతో ముందుకు రావా లని మల్కాజిగిరి 140వ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత తుపాకుల జనార్ధన్ పిలుపు నిచ్చారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గంలో ఎక్కడైనా, ఎవరైనా విద్యార్థులు లిఫ్ట్ లేదా డ్రాప్ కోరితే స్థానికులు, వాహనదారులు సాధ్యమైనంత వరకు వారికి సహాయం చేయాలని ఆయన సూచించారు. ఒక్క నిమి షం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతి నిరా కరించే పరిస్థితులు ఉంటాయని, వారికి సమ యపాలన అత్యంత కీలకమవుతుందన్నా రు.మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉంటాయని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సామాజి క బాధ్యతగా వారికి సహయపడాలని ఆయ న కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థు లపై మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ధైర్యం చెప్పడం, సమయానికి కేంద్రా లకు చేరుకునేలా చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమన్నారు. "మనం చేసే



ఓ చిన్న సహా యం కూడా ఒక విద్యార్థి భవిష్యత్తును అందంగా మార్చగలదన్నారు. పరీక్షల కాలం లో సేవాభావంతో ముందుకు వచ్చి విద్యా ర్థులకు తోడ్పాటు అందిద్దాం" అన్నారు. మల్కాజిగిరి డివిజన్ ప్రజలు, విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఆదర్శంగా నిలవాలని తుపాకుల జనార్ధన్ కోరారు.

# క్రెడిట్ కార్డు నకిలీ లింకు నొక్కడంతో అకౌంట్ నుండి డబ్బులు మాయం

శంకర్పల్లి మేజర్ న్యూస్ : క్రెడిట్ కంపెనీ వాళ్లమని ఫోన్ చేసి వారు పంపించిన లింకు నొక్కడంతో ఓ వ్యక్తి అకౌంటు నుండి రూ 88 వేలు మాయం అయిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మోకిలా సిఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మోకిలా గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఫిబ్రవరి 4వ తేదీన ఓ క్రెడిట్ కార్డు కంపెనీ వాళ్ళమంటూ రమేష్ సెల్ఫోన్ కు ఫోన్ చేసి రివర్స్ పాయింట్స్ ఉన్నాయని చెప్పి లింకు పంపడంతో, రమేష్ వెంటనే లింకును నొక్కడంతో తన అకౌంట్ నుండి రూ. 88 వేలు డెబిట్ అయ్యాయి. వెంటనే కంగుతిన్న బాధితుడు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వీరబాబు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

### ఫలక్నుమా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ఉత్సవాలు




చార్మినార్, మేజర్ న్యూస్: ద్విచక్ర, త్రీ చక్ర నాలుగు చక్రాల వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఫలక్నుమా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ సూచించారు. ఫలక్నామా ట్రాఫిక్ పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు హైదరాబాద్ పాతబస్తీలోని కిషన్ బాబు వై జంక్షన్ వద్ద రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫలక్నుమా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనదారులు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలని సూచించారు. దీంతోనే వాహనదారుల ప్రాణాలకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రతి కస్టమర్‌కి 'వీఐపీ' ఫీల్ అందించే విఎల్సీ సెలూన్ ప్రారంభం

### జూబ్లీ హిల్స్‌లో గ్రాండ్ ఓపెనింగ్...




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 36లో ఉన్న ఎన్బీకే బిల్డింగ్ 6వ అంతస్తులో 'వీఎల్సీ సెలూన్' ప్రారంభమైంది. అందం, ఆత్మవిశ్వాసం, విశ్రాంతి, ఈ మూడింటినీ ఒకే చోట అందించే లక్ష్యంతో ప్రారంభమైన ఈ సెలూన్ లాంచ్ వేడుకలో అనేక మంది ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు. సెలూన్ వ్యవస్థాపకులు భగత్ మరియు మాధురి బొల్లా ఈ సందర్భంగా తమ విజన్‌ను పంచుకున్నారు. "ప్రతి కస్టమర్ మా దగ్గర వీఐపీ" --- భగత్, ఫౌండర్ భగత్ మాట్లాడుతూ, "ఈ విఎల్సీ సెలూన్‌ను నేను నా భార్య మాధురితో కలిసి ప్రారంభించాం. ఇది ఆమె ఎన్నో సంవత్సరాల కల. సాధారణంగా చాలా సెలూన్లు ఒకే రకమైన సర్వీసులు, ఒకే తరహా అనుభవం అందిస్తుంటాయి. కానీ మేము కస్టమర్‌కు యూనిక్ సర్వీస్‌తో పాటు ప్రత్యేక అనుభవం ఇవ్వాలని భావించాం. మనకు రెస్టారెంట్లు ఉన్నా కూడా ప్రత్యేకమైన అంబియన్స్, సర్వీస్ అనుభవం కోసం కేఫేలకు వెళ్తాం. ఇది మా మొదటి బ్రాంచ్. మీ అందరి సహకారంతో మరింతగా ఎదుగుతాం" అని తెలిపారు."

**"నా కల నేడు నిజమైంది" --- మాధురి బొల్లా ..** మ్యానేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ మాధురి బొల్లా మాట్లాడుతూ, "మా విఎల్సీ సెలూన్ లాంచ్‌కు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మా లక్ష్యం ఒక్కటే, కస్టమర్ మా సెలూన్‌లో అడుగు పెట్టిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు వీఐపీలా అనిపించాలి. మేమిచ్చే సేవల నాణ్యత వల్ల వారు తప్పకుండా మళ్లీ మా దగ్గరకు రావాలి.అందం అంటే కేవలం మెరుపు కాదు... అనుభవం కూడా కావాలి అనే భావనతో ప్రారంభమైన సెలూన్, జూబ్లీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకునేలా ముందుకు సాగుతోంది.

# హైదరాబాద్‌లో ఆర్అండ్‌డీని విస్తరించిన నాసుని

### టీమ్స్, ఏఐ అవసరాల కోసం తన ఎంటర్‌ప్రైజ్ ఫైల్ డేటా ప్లాట్‌ఫాం మరింత బలపేతం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీమ్స్‌కు, వాటికి మద్దతు ఇచ్చే కృత్రిమ మేధస్సుకు ఎంటర్‌ప్రైజ్ ఫైల్ డేటా పునాది అందించే నాసుని సంస్థ హైదరాబాద్‌లోని తన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని విస్తరించినట్టు ప్రకటించింది. యూనిఫైడ్ ఫైల్ డేటా మేనేజ్‌మెంట్, రక్షణ, యాక్టివేషన్ రంగాల్లో ఆవిష్కరణ వేగం పెంచాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఈ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ "హైదరాబాద్ గ్లోబల్ కంపెనీలు ప్రధాన ఉత్పత్తి ఇంజినీరింగ్‌ను స్థాపించే కేంద్రంగా ఎదిగింది. కేవలం సహాయక సేవల స్థాయి దాటింది. ఇక్కడ ఆర్అండ్‌డీ విస్తరణకు నాసుని తీసుకున్న నిర్ణయం రాష్ట్రం అధునాతన డేటా మౌలిక వసతులు, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ అభివృద్ధికి మద్దతు ఇవ్వగల సామర్థ్యంపై విశ్వాసాన్ని చూపుతోంది" అని తెలిపారు.పలు రంగాల్లో కీలక ఆపరేషనల్ డేటా ఫైళ్ల రూపంలో, ఇంజినీరింగ్ డ్రాయింగ్స్, క్యాడ్ మోడల్స్, ఆర్థిక పత్రాలు, మీడియా ఎసెట్స్, కాంప్లయెన్స్ రికార్డులు, ప్రాజెక్ట్ డాక్యుమెంటేషన్ వంటి వాటిల్లోనే ఉంటుంది. ఈ సమాచారం సంస్థలకు చాలా కీలకం. ఏఐ ఏజెంట్లు ఫైల్ కంటెంట్‌ను సేకరించడం, విశ్లేషించడం, సృష్టించడం పెరుగుతున్న నేపథ్యంలో ప్రొడక్షన్ ఫైల్ సిస్టమ్‌లతో పరస్పర చర్యలు వేగంగా పెరుగుతున్నాయి. అయితే ఏఐకి కేవలం ముడి డేటా యాక్సెస్ సరిపోదు. అనుమతులకు అనుగుణంగా, సందర్భాన్ని ప్రతిబింబించే సమగ్ర ఫైల్ డేటా అవసరం. ఎంటర్‌ప్రైజ్ ఏఐకి మోడల్స్ అడ్డం కాదు. ఫైల్ డేటా సంసిద్ధతే ప్రధాన సవాల్," అని నాసుని సీఈఓ శామ్ కింగ్ తెలిపారు. "ఫ్రాగ్మెంటెడ్ ఫైల్ మౌలిక వసతులపై సంస్థలు ఏఐని విస్తరించలేవు. హైదరాబాద్ విస్తరణతో మా యూనిఫైడ్ ఫైల్ డేటా ప్లాట్‌ఫామ్‌కు ఇంజినీరింగ్ బలం పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంస్థలకు భద్రమైన, స్థిరమైన, విశ్లేషణలకు సిద్ధమైన సేవలు అందించే వేగం పెరుగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాసుని చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ నిక్ బర్లింగ్, నాసుని సీనియర్ డైరెక్టర్, ఇండియా సైట్ లీడర్ జి.పెదరెడ్డప్ప పాల్గొన్నారు.

**ప్రపంచవ్యాప్తంగా ఎంటర్‌ప్రైజ్ విస్తరణకు మద్దతు...** 70కి పైగా దేశాల్లో 800కి పైగా ఎంటర్‌ప్రైజ్ కస్టమర్లకు నాసుని తన సేవలు అందిస్తోంది. వేల ప్రాంతాల్లో బిలియన్ల ఫైళ్లను నిర్వహిస్తోంది. స్టోరేజ్, బ్యాకప్, డిజాస్టర్ రికవరీ, ర్యాన్సమ్‌వేర్ రక్షణ, ఎనలిటిక్స్ సేవలను ఒకే హైబ్రిడ్ క్లౌడ్ పరిష్కారం ద్వారా కేంద్రీకృతంగా సమన్వయం చేస్తోంది. తయారీ, ఆర్థిక సేవలు, వైద్యం, మీడియా, ఇంధనం, పబ్లిక్ సెక్టార్ వంటి రంగాల్లో అన్‌స్ట్రక్చర్డ్ డేటా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రం గ్లోబల్ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సంస్థల ఆధునీకరణ కార్యక్రమాలకు ఇది కీలక మద్దతు అందించనుంది.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**

**O.S.No. 86 OF 2026**

Between:

**Valaparla Praveen,** S/o. Late Valaparla Shalem Raj, Aged about: 63 years, Occ: Business, Flat no.12-5-55/A, First Floor, Lallaguda, Tarnaka, Secunderabad-500017, Telangana State. ... Plaintiff

**AND**

**1. The Tahasildar,** Keesara Mandal, Mechal Malkajgiri District , T.S.

**2. All Concerned** ...Defendants

To,

**All Concerned**

Please take notice that the above named Plaintiff filed suit for declaration declaring that the Plaintiff is the sole legal heir of the deceased Late Sri. Valaparla Asish Kumar, who died on 29.12.2020 in respect of the estate i.e. suit schedule property. The above suit is posted on **12/03/2026** for your appearance. All Concerned are hereby summoned to appear either in person/s or through an Advocate with your defense, if any at 10.30 AM on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and decided exparty.

**( SUIT SCHEDULE PROPERTY )**

All that the Plot No.377, in Survey. No.100/101, admeasuring 200 Sq. Yards, or 167.2 Sq. Mtrs., Situated at Cheeryal Village & Grampanchayat, Keesara Mandal, Ranga Reddy District (presently Medchal-Malkajgiri District) under S.R.O. Keesara and bounded by:- **North**: Plot No.376, **South**: Plot No.378 **East** : Plot No.407, **West**: 25' wide Road

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**M/s. BARLAPATI MAHESH,**
Advocate,
R/o. H.No. 4-128/5, Road No. 21, Cheeryal, Keesara Mandal, Medchal-Malkajgiri District-501301. **Cell: 8019118190**

**IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: MEDCHAL - MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

S.O.P. No. 2 OF 2026

BETWEEN:

Garapaty Narayan Rao S/o Late Garapaty Subba Rao, Aged about: 72 years, Occ: Business, R/o H.No.2-2, H-12, Street No.2, Kakatiyanagar, Habsiguda, Uppal, Hyderabad. ...Petitioner

AND

1. SKF India Ltd., (previously Associated Bearing Company Ltd.,) Rep. by its authorized signatory Regd. Office at HOECHST House,Nariman Point, Bombay - 400 021.
2. MUFG Intime India Private Limited CIN; U67190MH1999PTC118368, C-101, Embassy 247 Part, L.B.S. Marg, Vikhroli (West), Mumbai - 400 083, Maharastra.
3. All Concerned ...Respondents

To

3. All Concerned ...Respondents

Please take notice that the above S.O.P. has been filed by the petitioner for grant of succession certificate in respect of shares standing in the name of Late Garapaty Subba Rao lying with the Respondent No.1 and 2, and the same is posted on 16-03-2026, if any person/s having any objection / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court//

**T. NARSIMHA REDDY,** ADVOCATE
Off: 42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040.
Ph: 9849373312

# ప్రజా సమస్యలపై సిపిఐ మండల సమితి సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజల సమస్యలపై ప్రగతి నగర్ పంచవటి అపార్ట్మెంట్స్‌లో సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం బాచుపల్లి మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సిపిఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు. ప్రత్యేకంగా చెత్త పేరుకుపోవడం, గుర్రపు డెక్కలు అధికమవడం వల్ల దోమల ఉధృతి పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేలు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆయా పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, రెవిన్యూ కార్యాలయానికి స్థలం కేటాయించినప్పటికీ భవన నిర్మాణం ప్రారంభం కాలేదని విమర్శించారు. అలాగే నిజాంపేట్ సర్కిల్ కార్యాలయానికి కూడా స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆశి యాదయ్య, కె. వాసు, పొన్నకంటి దస్తగిరి, శివారెడ్డి, కె. మల్లేష్, పి. సింధూరి, పి. కవిత, నర్సమ్మ, కుమార్, చంద్రయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో దోమల నివారణపై బీజేపీ ధర్నా



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ సర్కిల్ పరిధిలో దోమల సమస్య తీవ్రరూపం దాల్చడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గతంలో ప్రత్యేకంగా, అలాగే మీడియా ద్వారా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ ప్రజా సమస్యల కంటే వసూళ్లపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. దోమల సమస్య రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అధికమైందని తెలిపారు. బస్తీ ప్రాంతాల్లో దోమల ఉధృతి కారణంగా ప్రజలు ఆరుబయట కూర్చోలేని పరిస్థితి నెలకొన్నదని, ఇళ్లలో కూడా రాత్రివేళ ప్రశాంతంగా నిద్రపోవడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓపెన్ మోరీలు ఉన్నా దోమలు అంతగా ఉండేవి కాదని, ప్రస్తుతం పరిశుభ్రత లోపం, డ్రైనేజ్ సమస్యల కారణంగా పరిస్థితి దిగజారిందని పేర్కొన్నారు. దోమల నివారణ కోసం తక్షణమే ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేలు, మురుగు కాల్వల శుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని దోమల నియంత్రణకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి పరిధిలోని గుల్మోహర్ పార్క్ కాలనీలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పతంజలి యోగా ఉచిత యోగా తరగతులు 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వందమంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని హోమం, మంత్రోచ్చారణ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువులు నూనె సురేందర్, వెంకటేష్ మాట్లాడుతూ, గుల్మోహర్ పార్క్‌లో గత ఎనిమిదేళ్లుగా నిరంతరంగా ఉచిత యోగా శిక్షణ అందిస్తూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత్ స్వాభిమాన్ సమితి రాష్ట్ర సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శరీరంలోని అంతర్గత, బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా మానసిక ప్రశాంతతను కలిగించడంతో పాటు ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డుల్లో కనీసం 50 యోగా తరగతులు ప్రారంభించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షుడు శ్రీధర్, బీఎస్టీ ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ, సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలి


## సైన్స్ ఎగ్జిబిషన్‌తో విద్యార్థుల్లో పరిశోధనా స్ఫూర్తి పెరుగుతుంది: మాజీ కార్పొరేట్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలని సూచించారు. విద్యావకాశాలు, వసతులు ఎలా ఉన్నా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకుని దేశానికి రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమైన వ్యక్తి అని పేర్కొన్నారు. అనంతరం స్కౌట్స్ ఑ గైడ్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేటర్ సమక్షంలో పరేడ్ నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి , శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య , పి.ఆర్.టి.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి,ఉదయ్ కుమారి, కరుణ , కేశవరెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎమ్మెల్యే 'మర్రి', 'నందికంటి' ఆశీస్సులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు వివాహ శుభకా ర్యాలకు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత నందికంటి శ్రీధర్ వేర్వేరుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు తమ దీవెనలు అందజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఐశ్వ ర్యంగా, ఆరోగ్య, సు సంపన్నంగా కొనసాగా లని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, సూర్యప్రకాష్ రావు, గుత్తి చందూ, వంశీ ముదిరాజ్ తదితరులు హజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## మార్చి 3న 'తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం'



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. మార్చి 3న నాగోల్‌లోని పీ.ఎం.ఆర్. గార్డెన్స్ లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా–ఉపాధి అవకాశాల విస్తరణకు తమ కట్టుబాటును స్పష్టం చేశారు. మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో కీలకమని పేర్కొంటూ, పార్టీలకు అతీతంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### -ఎస్సార్ నగర్ ట్రాఫిక్ సీఐ కె. మహేష్




అమీర్ పేట,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సార్ నగర్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం ఎస్సార్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దిశానిర్దేశం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ట్రాఫిక్ సీఐ కె. మహేష్ మాట్లాడుతూ.. వాహనదారులు ముఖ్యంగా వాటర్ ట్యాంకర్ డ్రైవర్లు అతివేగంగా వెళ్లడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వంటివి మానుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి – ప్రాణాలు కాపాడుకోవాలి అనే నినాదంతో ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యం ఇతరుల ప్రాణాలకు హాని కలిగించకూడదని ఆయన స్పష్టం చేశారు. మలుపుల వద్ద జాగ్రత్తగా ఉండాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ?ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు బి. రాంబాబు, శ్రీరాములు, ఏఎస్సై బ్రహ్మానాయుడు, మొబైల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం

● గతంలో కంటే ఎక్కువగానే కార్డులు.. ఆందోళన వద్దు ● డీజేఎఫ్‌టీ ప్రతినిధులకు సీఎం సీపీఆర్వో డాక్టర్ మల్సూర్ హామీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన వారెవరికీ అన్యాయం జరగనివ్వబోమని ముఖ్యమంత్రి సీపీఆర్వో డాక్టర్ మల్సూర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించిన విధంగా.. గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం సచివాలయంలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) రాష్ట్ర నాయకులు ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రిడిటేషన్ల జారీలో ప్రస్తుతం నెలకొన్న గందరగోళాన్ని సంఘం నేతలు సీపీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. డెస్క్ జర్నలిస్టులందరికీ కార్డులు ఇవ్వాలని కోరారు. జిల్లాల వారీగా పనిచేస్తున్న సబ్ ఎడిటర్ల సంఖ్య, గతంలో వారికి ఇచ్చిన కార్డుల వివరాలు, ఎడిషన్ సెంటర్లు, జిల్లా డెస్కుల సమాచారాన్ని ఈ సందర్భంగా వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మల్సూర్... కార్డుల సంఖ్యను తగ్గించవద్దని మంత్రి పొంగులేటి అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చారని గుర్తుచేశారు. గతంలో ఎన్ని అక్రిడిటేషన్లు ఇచ్చారన్న జాబితాను తెప్పించి పరిశీలిస్తామని, సమాచార శాఖ మంత్రి, కమిషనర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. సీపీఆర్వోను కలిసిన వారిలో డీజేఎఫ్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్, నాయకులు దొడ్డి శేఖర్, ఓగేటి కిరణ్ కుమార్, వినోద్ రావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు.పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయ పడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పని చేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కే నైన్ 'తేజ' 2024--25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కే నైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు.బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.



# ఎస్సార్ నగర్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

అమీర్‌పేట,మేజర్ న్యూస్:ఎస్సార్ నగర్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు భారీస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ సిఐ మహేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో భాగంగా మైత్రీవనం, అమీర్‌పేట్,ఎస్సార్ నగర్ ప్రధాన జంక్షన్ల వద్ద బ్రీత్ అనలైజర్లతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పరిమితికి మించి మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సిఐ తెలిపారు.రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి : పోతుల వినోద్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ మౌలాలిలోని చారిత్రాత్మక మౌలాలి దర్గా వద్ద సీసీ రోడ్ల పనులు ప్రారంభమైనాయి. ఈ పనులను ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ...రంజాన్ మాసం పురస్కరించుకుని స్థానిక ముస్లింల అభ్యర్ధన మేరకు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకా రంతో మౌలాలి దర్గా పరిసరాలలో నూతనం గా సీసీ రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభమైనా యని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని రావాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. రంజాన్ మాసంలో మౌలాలిలో సీసీరోడ్లు పనులు ప్రారంభం కావడటం పట్ల స్థానిక ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షకిల్, స్థానికులు పాల్గొన్నారు

## నేడు బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి పట్టాభిషేకం

**ఎల్బీనగర్ నుండి బయలు దేరిన 50 మంది భక్తులు**


**పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్న కౌలె జగన్నాదం**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బ్రహ్మంగారి మఠానికి 8వ తరం 12వ పీఠాధిపతిగా వీర ధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషకం కార్యక్రమం ఉంటుందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. ఈ మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని సాగర్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయం నుంచి సుమారు 50 మంది భక్తులు బయలుదేరారు. కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగన్నాదం కోరారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వర దేవాలయంలో జనరంజకంగా జరుగుతున్న ప్రవచన కార్యక్రమాలు








వనస్థలిపురం,మేజర్ న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి భాగవతం ప్రవచనం రెండు రోజు ప్రవచన కర్త బ్రహ్మ శ్రీ యనమంద్ర భువన మోహన శర్మ ను వనస్థలిపురం భక్త సమాజం వారు, దేవాలయం తరపున దేవాలయ ప్రధాన అర్చకులు ఓం ప్రకాష్, వెంకటేశ్వర చారి తదితర పెద్దలు పూల మాలలతో సత్కరించి ప్రవచన కార్యకమాన్ని ప్రారంభించారు. ఈ నాటి శ్రీ దేవి భాగవంతంలోని ముఖ్యమైన రెండు అధ్యాయాలలో ప్రధానమైన కలియుగ ప్రభావాన్ని గురించి, భాగవతం గురించి వివరణగా విశ్లేషణగా వివరిస్తు వచ్చిన భక్తులను రంజింప చేశారు. కార్యక్రమంలో దేవాలయం పాలక మండలి అధ్యక్షులు వేముల జయరాములు, లక్ష్మినారాయణ, తాతయ్య, ఓం ప్రకాష్, తదితర భక్తులు పాల్గొనగా, కార్యక్రమ ముఖ్య అతిధిగా బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి పెళ్లూరి సత్యనారాయనమూర్తి, మహిళా భక్తులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు దేవాలయం వారు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో జన రంజకంగా జరుగుతున్న ప్రవచన కార్యక్రమాలలో భక్తులు, కాలనీల వాసులు పాల్గొని దిగ్విజయం చేయాలని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు కుమార్తె వాసవి, శశాంక్‌ల వివాహ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, శ్యామ్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు భరత్ గౌడ్, జలీల్ ఖాన్, చింతకింద సురేష్, పరుశురాం, పూర్ణచంద్రరావు, దుర్గాప్రసాద్, లక్ష్మణ్ తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిత్రా హిల్స్‌లో ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆకస్మిక తనిఖీలు

### కొబ్బరి వ్యర్థాల నిర్వహణపై కఠిన హెచ్చరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణను కట్టుదిట్టం చేస్తూ ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి బృందం మిత్రా హిల్స్‌లో ఇంటింటికీ వెళ్లి కొబ్బరి సేకరణను సమగ్రంగా పరిశీలించింది. ఎస్ ఏటి వాహనాలకు మిగిలిపోయిన కొబ్బరి వ్యర్థాలను అప్పగించని కొంతమంది కొబ్బరి విక్రేతలను అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2016 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన విక్రేతలపై జరిమానాలు విధించనున్నట్లు ఉప కమిషనర్ స్పష్టం చేశారు. సమతానగర్ కాలనీలో భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా విక్రేతలు తప్పనిసరిగా వ్యర్థాల వేరు నిల్వ, సమయానికి అప్పగింత పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (, అసిస్టెంట్ ఇంజినీర్ -- ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఉదయం పారిశుధ్య తనిఖీ -- హైదర్‌నగర్ లింక్ రోడ్‌లో ఫిర్యాదు పరిష్కారం ఉదయం నిర్వహించిన పారిశుధ్య తనిఖీ మరియు సిబ్బంది హాజరు పరిశీలనలో భాగంగా ఉప కమిషనర్ చాముండేశ్వరి హైదర్‌నగర్ లింక్ రోడ్‌ను సందర్శించారు. నిన్న అందిన పారిశుధ్య సంబంధిత ఫిర్యాదును జిహెచ్ఎంసి బృందం తక్షణమే పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు.ప్రజల ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన, పరిశుభ్రత ప్రమాణాల అమలు మా ప్రాధాన్యం," అని ఉప కమిషనర్ చాముండేశ్వరి పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వ్యాపారులు, వీధి విక్రేతలు, నివాసితులు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2016ను కచ్చితంగా పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం అధ్యాపకుల పరిశోధనా కృషికి మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీధర్ అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సదస్సు లో ఫైనాన్స్ ట్రాక్‌లో ఆయన మొదటి స్థానంలో నిలిచారు. 'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికతో సమర్పించిన పరిశోధనా పత్రం లోతైన విశ్లేషణ, స్పష్టమైన భావ ప్రకటనతో సమీక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా డాక్టర్ శ్రీధర్‌ను అభినందించారు. గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించి జాతీయ ఐక్యత, దేశభక్తికి నివాళులర్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం పట్ల తమ గౌరవాన్ని చాటుతూ గీతం కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# పట్టణ పరిశుభ్రతపై రాజీ లేదు: ఉప కమిషనర్ చాముండేశ్వరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై యంత్రాంగం మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో, బల్క్ గార్బేజ్ జనరేటర్‌గా గుర్తించిన మెహఫిల్ రెస్టారెంట్ వద్ద వ్యర్థాల నిల్వ, వర్గీకరణ, శానిటేషన్ ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా డీఈ, ఏఈ ఎస్‌డబ్ల్యూయం అధికారులతో కలిసి ఉప కమిషనర్ చాముండేశ్వరి నియమాలు 2016 అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తడి--పొడి వ్యర్థాల వేరు నిల్వ, ఆన్‌సైట్ ప్రాసెసింగ్ లేదా అధీకృత ఏజెన్సీలతో టైఅప్, సమయానికి వ్యర్థాల అప్పగింత వంటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యాజమాన్యానికి సూచించారు. నిబంధనల ఉల్లంఘనకు తావిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ నోటీసు జారీ చేశారు. "పట్టణ పరిశుభ్రత ప్రజల ఆరోగ్యానికి నేరుగా సంబంధించింది. నియమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబడదు," అని ఉప కమిషనర్ చాముండేశ్వరి కఠినంగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని అన్ని బల్క్ గార్బేజ్ జనరేటర్లు ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు 2016ను కచ్చితంగా అమలు చేసి, పరిశుభ్రమైన నగర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి వేగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఉదయం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ప్రాధాన్య సమస్యలు, అమలులో ఉన్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన నూతన ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. భేటీలో కూకట్ పల్లి కూడలి వద్ద ప్రతిపాదిత ఫ్లై ఓవర్ నిర్మాణం, చెరువుల సుందరీకరణ, జేఎన్‌టీయూ వద్ద రోడ్డు విస్తరణ ఫ్లై ఓవర్ ప్రణాళికలు సహా పలు మౌలిక సదుపాయాల అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ప్రజలకు ఉపశమనం కలిగించేలా పనులను వేగవంతం చేయాలని బండి రమేష్ విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం కమిషనర్ గుమ్మల శ్రీజన మాట్లాడుతూ, త్వరలో జోనల్ సర్కిల్ స్థాయిలో అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కోవాసెంట్ టెక్నాలజీస్‌కు ఐఎస్ఓ /ఐఈసి గుర్తింపు

Covasant
AI-Driven. Human-Inspired.

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ టెక్నాలజీ సంస్థ కోవాసెంట్ టెక్నాలజీస్, ప్రపంచవ్యాప్తంగా ఐఎస్ఓ /ఐఈసి 42001:2023 ప్రమాణిత సర్టిఫికేషన్‌ను పొందిన కొద్ది సంస్థలలో ఒకటిగా నిలిచింది. ఈ సర్టిఫికేషన్, ప్రపంచంలోనే తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణంగా గుర్తించబడింది. ఈ గుర్తింపు ద్వారా, కోవాసెంట్ టెక్నాలజీస్ ఏజెంటిక్ ఏఐ యొక్క పరిశీలన, ప్రణాళిక, అమలు మరియు నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు సాక్షాత్కారం ఇచ్చింది. ఈ వ్యవస్థతో, ఏఐ ప్రాజెక్టులను పర్యవేక్షించడం మరియు ఉత్పత్తి స్థాయికి రిస్క్ లెస్‌గా తీసుకురావడం సాధ్యమవుతోంది. కోవాసెంట్ టెక్నాలజీస్ చైర్మన్ సి.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, "ఈ సర్టిఫికేషన్ మన కృషికి ప్రామాణికతను కలిగిస్తుందని చెప్పారు. సరైన పరిపాలన ఆధారిత విధానంతో ఏఐ వ్యవస్థలను నిర్మించటం విజయం సాధించడంలో కీలకం." కోవాసెంట్ సీఈఓ శ్రీకాంత్ చక్కిలం మాట్లాడుతూ, "ఈ గుర్తింపు, మా సంస్థ ఏజెంటిక్ ఏఐని సత్వరంగా పైలట్ దశ నుండి ఉత్పత్తి స్థాయికి తీసుకెళ్లడానికి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందిస్తుందని తెలిపారు."

## దివంగత రావెళ్ల నరసింహారావుకు బండి రమేష్ నివాళులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వసంత నగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ ఫేస్--1లో నివాసముంటున్న రావెళ్ల నరసింహారావు స్వర్గస్తులైనారని తెలిసి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ వారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మందాలపు సాయిబాబా చౌదరి కూడా పాల్గొని మృతునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొక్కిలిగడ్డ ఫణీంద్రతో పాటు మధు, చావా శ్రీనివాస్, కొల్లు సత్యనారాయణ, గోపాల్ చౌదరి, వినోద్ బాబు, భాను, సుధాకర్, సాంబశివరావు తదితరులు హాజరయ్యారు. నాయకులు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పూర్తికాని సీసీ రోడ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో నిధులు మంజూరై పూర్తికాని రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ( ఈ ఈ ) ని కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనులు ఆలస్యమవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా ప్రయాణం కష్టతరంగా మారుతోందని తెలిపారు . ప్రజల సౌకర్యార్థం తక్షణ చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈఈ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# ఉద్యోగులకు నగదు రహిత చికిత్స

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీజీవో కృతజ్ఞతలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కి నగదు రహిత చికిత్స పథకం అమలుకై టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్- నగదు రహిత చికిత్స పథకం, రూ.1.20 కోట్ల ప్రమాద కోట్ల మూలనిధితో పథకానికి నేపథ్యంలో అన్ని ఉద్యోగ వర్గాల చిరకాల వాంఛను నెరవేర్చారంటూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ. ఖాదర్ గార్లు గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్స లను పొందే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అవకాశం లభించడం ఎంతో ఆనందదాయకం అని తెలిపారు. ఈ సందర్భంగా కేబినెట్ మంత్రివర్యులకు, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, ఇట్టి ప్రయోజనాలను సాధించటంలో కృషి సలిపిన టి జి వో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బి.శ్యామ్ గార్కి నిండైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న, ట్రెజరర్ వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ , సంయుక్త కార్యదర్శులు డాక్టర్. క్రొత్త విద్యా సాగర్, శ్రీరామ్, సరస్వతి గారు పాల్గొన్నారు.

# అవార్డులు అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ గత కొంతకాలంగా చేస్తున్న ఆర్థిక , సామాజిక సేవలను గుర్తించిన డిస్టిక్ 320 ఏ రీజియన్ చైర్ పర్సన్ లయన్ రఘుపతి రెడ్డి నాలుగు క్లబ్ సేవా అవార్డ్స్ తో పాటు మూడు వ్యక్తిగత అవార్డులను అందజేసినట్లుగా అపూర్వ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఈఎస్ సూర్యనారాయణ మాస్టారు వెల్లడించారు. మంగళవారం రాత్రి ఆర్కే రిసార్ట్, బొంగులూరు లో జరిగిన రెడ్ రీజియన్ మీట్ లో తమకు అందజేసినట్లు చెప్పారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు, సభ్యులు లయన్ సూర్య తేజ సుబ్రాంతు మాస్టార్లకు కల్చరల్ బెస్ట్ కొరియోగ్రాఫర్ అవార్డులను అందజేసినట్లు చెప్పారు. ఈ రీజియన్ మీట్ కు ముఖ్య అతిథులుగా పిడిజి లయన్ ఎస్ నరేందర్ రెడ్డి, పీడీజి లయన్ ఎం రాజగోపాల్ రెడ్డి, పి డి జి లయన్ చెన్న కిషన్ రెడ్డి, పి డి జి లయన్ జూలూరి రఘు, పిజిడి లయన్ బండారు ప్రభాకర్ లు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ జోనల్ చైర్ పర్సన్ లయన్ ప్రశాంత్ రెడ్డి, చాప్టర్ ప్రెసిడెంట్ ట్రెజరర్ లయన్ నైనా దేవి, అడ్వైజర్ లయన్ ఉమా శంకర్ రెడ్డి లు తమకు అభినందనలు తెలిపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ సభ్యులు, ముఖ్యులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధ యుగంలో విద్యార్థుల కెరీర్ సన్నద్ధతపై దృష్టి

## అపోలో - లెస్టర్ విద్యా సదస్సు




హైదరాబాద్, మేజర్ న్యూస్: కృత్రిమ మేధ యుగంలో అంతర్జాతీయ కెరీర్ అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ది అపోలో యూనివర్సిటీ, యూకేకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్ ఆధ్వర్యంలో ది పార్క్, సోమాజిగూడలో 'అపోలో - లెస్టర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026' నిర్వహించాయి. 'ఏఐ యుగంలో గ్లోబల్ కెరీర్లు' థీమ్తో జరిగిన ఈ సదస్సు 2030 నాటికి ఉద్యోగ రంగంలో విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్ ప్రొవోస్ట్ ఑ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రియెట్టా ఓ కానర్ మాట్లాడుతూ ఈ సదస్సులో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. అపోలోతో ఈ భాగస్వామ్యం కేవలం సంప్రదాయ ఉన్నత విద్యకే పరిమితం కాదన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్లో ఉపాధి నైపుణ్యాలను పాఠ్యప్రణాళికలో భాగం చేస్తున్నామన్నారు. కేవలం సిద్ధాంతాలు బోధించడం లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కెరీర్కు అవసరమైన నైపుణ్యాలు అందించడానికి అన్ని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వంద గంటల పని సంబంధిత అభ్యాసాన్ని అంతర్భాగం చేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్ మాట్లాడుతూ ప్రస్తుతం వరల్డ్ ఎడ్యుకేషన్ అనేది పాస్పోర్ట్పై పడే ముద్ర కాదన్నారు. ఆలోచనా దృక్పథంలో రావాల్సిన మార్పు అన్నారు. మూలాలతో కూడిన అంతర్జాతీయ సామర్థ్యం గల విద్యార్థులను తయారు చేయడమే మా లక్ష్యమన్నారు. భారతదేశంలో చదివినా, యూకేలో చదివినా సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన 'క్రాస్-కల్చరల్ ఫ్లూయెన్సీ'ని (విభిన్న సంస్కృతులపై పట్టు) అందించడమే ధ్యేయమన్నారు.ఈ సదస్సులో పలు అంశాలపై చర్చలు జరిగాయి. నెక్స్ట్ జనరేషన్ గ్లోబల్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఇన్సైడ్ ద ఫ్యూచర్, కోర్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యత, టెక్-డ్రివెన్ బిజినెస్ ఎడ్యుకేషన్, హెల్త్కేర్, రీసెర్చ్, కంప్యూటర్ సైన్స్, అపోలో - లెస్టర్ సన్నద్ధత అంశాలపై చర్చించారు. విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడానికి విద్యా వ్యవస్థలు ఏ విధంగా అభివృద్ధి చెందాలనే అంశంపై ఈ ఫోరమ్ ఒక స్పష్టమైన దృక్పథాన్ని అందించింది. ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలు, కొత్తగా పుట్టుకొస్తున్న కెరీర్ అవకాశాలపై నిపుణులు చర్చలు జరిపారు. కెరీర్లు వేగంగా మారుతుండటం, కృత్రిమ మేధ ప్రభావంతో భారతీయ తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితిని ఈ సదస్సు దృష్టి పెట్టింది. సరైన విద్య, వృత్తిపరమైన మార్గాలను ఎంచుకోవడంలో స్పష్టత ఇచ్చింది. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా కెరీర్ ట్రెండ్స్, నైపుణ్యాల ప్రాముఖ్యత, చదువుకు, ఉద్యోగానికి మధ్య ఉన్న అంతరాన్ని ఎలా తగ్గించాలనే అంశాలపై ఆచరణాత్మక మార్గాలను సూచించింది. ఇంజనీరింగ్, టెక్నాలజీ, హెల్త్కేర్ (ఆరోగ్య సంరక్షణ), బిజినెస్ రంగాలపై ఈ సదస్సు ప్రత్యేకంగా దృష్టి సారించింది. బ్రిటన్, భారత్ నుంచి ఇరవై మందికి పైగా విశిష్ట వక్తలు ఈ సదస్సులో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఇందులో పరిశ్రమల ప్రముఖులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు ఉన్నారు. బాష్, గూగుల్, సన్ లైఫ్ గ్లోబల్, హెచ్ఏఎల్, థ్రిమర్ సాఫ్ట్వేర్, 101 జెన్ఏఐ, కిమ్స్ ఆసుపత్రులు, అపోలో నాలెడ్జ్, యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంగీత నృత్య నీరాజనం!!




:విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నృత్యనీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 12మంది నృత్యగురువులను సత్కరించారు. వారి శిష్యబృందం చేసిన నృత్యవిభావరి అలరించింది.,ఆర్జే శేఖర్ భాషా,అనుప్రసాద్,సినీనటుడు శివారెడ్డి అతిథులుగా హాజరయ్యారు. క్రిష్ణ.పద్మావతి,శ్రీనివాస్‌రెడ్డి, జి.దుర్గాశ్రీ,గౌతమిరాణి,కామేశ్వరమ్మ కీర్తిరెడ్డి,శివప్రసాద్,సింధూరి దేవి,కిరణ్మయి,నీలం విమల,రవి-నృత్యగురువులు పాల్గొన్నారు.విజయమాధవి కిషోర్(సంస్థ వ్యవస్థాపకురాలు)ఈ వేడుకను తెలుగు యూనివర్సిటీలో నిర్వహించారు.

-ముషీరాబాద్, మేజర్‌న్యూస్

# లంకా లక్ష్మీనారాయణకు సత్కారం



జస్టిస్ భవాని ప్రసాద్ (రిటైర్డ్ జస్టిస్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నటుడు, వ్యాఖ్యాత ,యువకళావాహిని సంస్థ నిర్వాహకుడు లంక లక్ష్మీనారాయణను ఆయన సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ ఈ వేడుకను నిర్వహించింది.'మధుర వచ ధురీణ-బిరుదును సంస్థ ప్రదానం చేసింది.ఉమ్మడి ఏపీలో న్యాయశాఖ ఉద్యోగిగా 'లంక' సేవలను అందించారు.నటుడు సుబ్బరాయశర్మ, దూరదర్శన్‌రిటైర్డ్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, కథక్ అంజిబాబు, నృత్యగురువు నిర్మలా ప్రభాకర్, సంస్థ నిర్వాహకులు వీకే దుర్గాలు ఈ వేడుకలో పాల్గొన్నారు. తులసీ తీర్థం -హాస్యనాటికను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ నాటికలో లంకలక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి సమస్యలపై డిజిపికి వినతి పత్రం

## మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రతినిధి బృందం డిజిపి దృష్టికి తీసుకెళ్లింది. ప్రధానంగా, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్--1 సర్వీస్ రోడ్‌పై కొనసాగుతున్న ఆక్రమణల వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అలాగే దేవాలయం ప్రహరీ గోడల పక్కన అనధికారికంగా ఏర్పడుతున్న హలీం సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక 3వ ఫేజ్ ఎల్ఐజీ పార్కుల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని, పార్కులను సురక్షితంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై డిజిపి శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత విభాగాల ద్వారా నివేదికలు తెప్పించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

# జోసెఫ్ (యేసు) కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ అయోధ్య నగర్ కు చెందిన సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం. జోసెఫ్ (యేసు) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బుధవారం కుత్బుల్లాపూర్ లోని వారి నివాసానికి చేరుకొని యేసు పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోసెఫ్ (యేసు) కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయోధ్య నగర్ కాలనీ స్థాపించిన నాటి నుంచి కాలనీ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం తపిస్తూ నాకు అత్యంత అప్తుడిగా ఉంటూ ప్రజల మనిషిగా మంచి పేరు తెచ్చుకొన్న యేసు మన మధ్య లేకపోవడం వారి కుటుంబసభులతో పాటు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనసింహకు ఉద్యోగ పెన్షనర్ల జెఏసి విజ్ఞప్తి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ పేరుతో స్వల్ప మార్పు, పెన్షనర్ల, పెన్షనర్లకు కూడా ట్రస్టులో ఆరుగురు ట్రస్టీలను చేర్చుట, స్కీంలో నగదు రహిత చికిత్స కొరకు చేర్చబడని కొన్ని శాఖల పెన్షనర్లు, గ్రాంట్ ఇన్ - ఎయిడ్ ద్వారా పెన్షన్, డిపార్ట్‌మెంటల్ నిధుల నుండి పెన్షన్ పొందుతున్న పెన్షనర్లను ఈ స్కీంలో చేర్చుట గురించి విన్నపము. 12వ తేదీన సెక్రటేరియట్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయించిన ప్రభుత్వ ఉత్తర్వు నం.186హెచ్‌ఎం అండ్ ఎఫ్‌డబ్ల్యు 8-10-2023. ఫిబ్రవరి 23న జరిగిన మంత్రి వర్గ సమావేశం నందు పెన్షనర్ల ఆరోగ్యము బాగోగుల గురించి శ్రద్ధతో ఆలోచించి నగదు రహిత చికిత్సా విధానమునకు ఆమోదము తెలుపుటతో పాటు "ప్రమాద భీమా పథకం" స్కీంలో పెన్షనర్లను కూడా చేర్చి ఆమోదించుట పట్ల హర్షమును ప్రకటిస్తూ ధన్యవాదములు తెలయచేశారు.ఎ. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్: ఈ ట్రస్ట్ వర్కింగ్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఉద్దేశించినది కాబట్టి పేరులో స్వల్ప మార్పులతో "ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ హెల్త్ కేర్ ట్రస్ట్" అని పున:నామకరణం చేయాలని ఇందుకు కొరకు సంబంధించిన జి.ఓ.లో తగు మార్పు చేయాలని కోరారు. బి. ముఖ్యంగా తమతో మనవి చేయునది ఏమనగా ప్రభుత్వ ట్రెజరీల ద్వారా పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు సుమారు 50 వేల వరకు ఉన్నారు. అనగా మొత్తం ప్రభుత్వ నిధుల నుండి పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు 338000 వరకు ఉన్నారు. అనగా వర్కింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు దాదాపు సమాన సంఖ్యలో ఉన్నారు. నూతనంగా ఏర్పాటు కాబోయే ట్రస్టులో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రాధాన్యతనే పెన్షనర్లకు కూడా వర్తింపజేస్తూ (6) ఆరుగురు ట్రస్టు బోర్డు సభ్యులను చేర్చాలని ఇందుకు జీ.ఓ. నెం. 186, తేదీ 8-10-2023 లో స్వల్ప మార్పులు చేయాల్సి ఉంటుందని మనవి చేశారు.(సి). ఇది కాక ప్రత్యేకంగా తమతో మనవి చేయునది ఏమనగా- ఈ క్రింద పేర్కొనబడిన శాఖలలో వివిధ కేడర్‌లలో రిటైరైన ఉద్యోగులను, ఉపాధ్యాయులను "ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్" లో చేర్చి వారి పెన్షన్ నుండి ప్రభుత్వం నిర్ణయించినట్లుగా మినహాయించుకొని ఆరోగ్య సేవలను అందించవలసిందిగా కోరారు. 1. పెన్షనర్స్ రిటైర్డ్ ఫమ్ ఎయిడెడ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ : ఎయిడెడ్ పాఠశాలలో, కళాశాలలో రిటైరైన వివిధ కేటగిరీల పెన్షనర్లు "ఫభుత్వ ట్రెజరీ"ల ద్వారా పెన్షన్ పొందుతున్నారు. కానీ వీరిని హెల్త్ స్కీంలో గతంలో చేర్చలేదు. వారిని చేర్చి పూర్తి వైద్య సౌకర్యములు కల్పించాలని కోరారు.2. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పెన్షనర్స్: వ్యవసాయ శాఖలోని మార్కెట్ కమిటీలలో వివిధ హెూదాలలో సేవలందించి రిటైరైన పెన్షనర్లు వారి శాఖ ద్వారా ప్రతి నెల పెన్షన్ పొందుతున్నారు. కానీ వీరికి ఆరోగ్య పథకంలో చోటు కల్పించలేదు. వీరు కూడా ప్రభుత్వం నిర్ణయించిన 1.5శాతం చెల్లించుటకు అంగీకరించియున్నారు. కావున వీరిని కూడా ఈ పథకంలో చేర్చి, వైద్య సౌకర్యములు కల్పించాలని కోరారు. 3. రిటైర్డ్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్: వివిధ యూనివర్సిటీలలో సేవలందించిన రిటైరైన బోధనేతర (నాన్ టీచింగ్ స్టాఫ్) సిబ్బంది నియామకము ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా, ప్రభుత్వ రూల్స్ ప్రకారం అపాయింట్‌మెంట్ పొంది సేవలందించి ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ నిధుల నుండి పెన్షన్ పొందుతున్నారు. వీరి నుండి కూడా ప్రభుత్వం నిర్ణయించిన 1.5శాతం మినహాయించి, స్కీంలో చేర్చి వైద్య సేవలందించాలని, వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రత్యేకంగా కోరారు.4. పెన్షనర్స్ ఆఫ్ గ్రంథాలయ సంస్థాస్ అండ్ జిల్లా గ్రంథాలయ సంస్థాస్: నగర గ్రంథాలయ సంస్థలో వివిధ కేటగిరీలలో సేవలందించి పదవీ విరమణ చేసిన ఈ పెన్షనర్లకు " గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వచ్చే నిధుల నుండి పెన్షన్ చెల్లిస్తున్నారు. కానీ ఇహెచ్ఎస్ సౌకర్యం కల్పించబడలేదు. వీరి నుండి నిర్ణయించిన 1.5శాతం వసూలు చేసుకొని, వీరందరికి ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో చేర్చి ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని కోరారు.4. రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆఫ్ స్పోర్ట్స్ అథారిటీ: తెలంగాణలోని "స్పోర్ట్స్ అథారిటీ,, సంస్థలో వివిధ కేడర్‌లలో సేవలందించి రిటైరైన పెన్షనర్లు "గ్రాంట్ ఇన్ ఎయిడ్" ద్వారా కేటాయించబడిన నిధుల నుండి నెలవారీ పెన్షన్లు పొందుతున్నారు. వీరిని కూడా ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో సభ్యులుగా చేర్చి వారి నుండి కూడా 1.5 శాతం వసూలు చేసి వారందరికి వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. 6. పెన్షనర్స్ ఆఫ్ ఇంటర్మీడియట్ బోర్డ్: ఇంటర్మీడియట్ బోర్డులో సేవలందించి రిటైరైన పెన్షనర్లు సుమారు 300 మంది ఉంటారు. వీరు ప్రభుత్వ ఉద్యోగులే, ప్రభుత్వ నియమావళి ప్రకారం నియమించబడి రిటైరైన వారే ప్రభుత్వం (ఇంటర్మీడియట్ బోర్డు) నుండి పెన్షన్లు చెల్లించబడుతున్నవి. కానీ స్కీంలో చేర్చబడక వైద్య సౌకర్యములు కల్పించబడలేదు. అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. వీరుకూడా ప్రభుత్వం నిర్ణయించిన 1.5శాతం చెల్లించుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డులో రిటైరైన పెన్షనర్లను కూడా నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో చేర్చి అందరితో పాటు వైద్య సదుపాయాలు అందించాలని కోరారు.7. రెసిడెన్షియల్ స్కూల్స్ - పెన్షనర్స్: (ఎ).తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బి). తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్: పై సంస్థలలో వివిధ కేటగిరీలలో సేవలందించి రిటైరైన పెన్షనర్లు "సబ్ ట్రెజరీ"ల నుండి పెన్షన్ పొందుతున్నారు. వీరికి ఇతర పెన్షనర్ల మాదిరిగానే వీరందరిని ఈ స్కీంలో చేర్చి అన్ని వైద్య సౌకర్యములు కల్పించాలని కోరారు. పైన ఉదహరించిన పెన్షనర్లు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉద్యోగములో చేర్చబడి, సర్వీసు రూల్స్ పాటిస్తూ, చివరికి పెన్షన్ రూల్స్ ప్రకారం రిటైరై పెన్షన్లు పొందుతున్నారు. వీరు గతంలో అనేకమార్లు తమను ఆరోగ్య పథకంలో చేర్చాలని వినతిపత్రములు సమర్పించుకొని యున్నారు.గత ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడైనను వీరిని నూతనంగా ఏర్పడబోయే ట్రస్టులో చేర్చాలని మనవి చేస్తున్నారు.(డి). ఎంప్లాయీస్ హెల్త్ ట్రస్ట్‌కు సంబంధించిన నియమావళి (రూల్స్ ఫ్రేమ్) రూపొందించే సమయంలో ఈ క్రింది అంశములను పరిగణనలోకి తీసుకోవాలని "తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జెఎసి" పక్షాన ప్రత్యేకంగా కోరుచున్నారు.1. పెన్షనర్ల ఆవటా వసూలులో అతి తక్కువ పెన్షన్ పొందుతున్న ఫ్యామిలీ పెన్షనర్ల నుండి మానవతా దృష్టితో 1శాతంకే పరిమితం చేయాలి. 2. ఉద్యోగులు, పెన్షనర్ల నుండి వసూలు చేయబడిన సొమ్ము ఒక ప్రత్యేక "హెడ్ ఆఫ్ అకౌంట్" (సపరేట్ హెడ్ ఆఫ్ ఎకౌంట్‌లో జయ చేయాలని కోరారు.3. ప్రభుత్వం ప్రతి నెల క్రమం తప్పకుండా తన వంతు వాటా జమచేయాలి. 4. ఉద్యోగులు, పెన్షనర్లు అందరినీ బలవంతంగా ఈ స్కీంలో చేర్చకుండా " చేరాలా వద్దా" అనే ఆప్షన్ వారికి కల్పించాలని కోరారు.5. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన జిపిఎఫ్, ఇన్సూరెన్స్, పెన్షన్ నిధులు ప్రభుత్వం ఇతర పనులకు దారి మళ్లించిన అనుభవం దృష్ట్యా నిధులు డ్రా చేసే అధికారం ముగ్గురు సభ్యులు అనగా ట్రస్ట్ సిఇఓ., ఒకరు ఉద్యోగుల ట్రస్టీ మరొకరు పెన్షనర్ల పక్షాన ట్రస్టీ ఉండాలని కోరారు. ఈ స్కీంలో "ఔట్ పేషెంట్ ట్రీట్‌మెంట్", యాన్యువల్ హెల్త్ చెకప్" మరియు ఆలోపతి, ఆయుర్వేద, యూనాని, హెూమియోపతి, సిద్ధవైద్య" తదితర వైద్య విధానాలలో కూడా నగదు రహిత చికిత్సన అనుమతించాలని కోరారు. 7. ట్రస్ట్ బోర్డు తరచు సమావేశాలు జరిపి సందర్భానుసారం అవసరాలనుఉ బట్టి మార్పులు, చేర్పులకు అవకాశం ఉండాలని కోరారు. 8. పెన్షనర్లు తరచు బెంగళూరు చెన్నై, విజయవాడ లాంటి రాష్ట్రాలలో తమ సంతానం పని చేసే పట్టణాలకు వెళ్లి జబ్బు పడితే దానిని పరిగణనలోకి తీసుకొని అక్కడ కొన్ని ఆసుపత్రులలోనైనా ఇట్టి సౌకర్యం కల్పించాలని కోరారు.

# ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

- ప్రేమ విఫలమవడంతో బలవన్మరణం
- మరో యూట్యూబర్ అఖిల్ రెడ్డితో ప్రేమ వ్యవహారంపై పోలీసుల విచారణ
- గతంలోనూ ఆత్మహత్యాయత్నం చేసినట్లు వెల్లడి



రాయదుర్గం,మేజర్ న్యూస్ : యూట్యూబర్‌గా గుర్తింపు పొందిన కోమలి (21) ఆత్మహత్య చేసుకున్నారు. మణికొండలోని చిత్రపురి కాలనీలో ఉన్న తన మేన మామ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆమె బలవన్మర ణానికి పాల్పడ్డారు. ప్రేమ విఫలమవ్వడంతోనే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, విశాఖపట్నంకు చెందిన కోమలి, మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ చదువుతూనే యూట్యూబ్ వీడియోలు చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. గత మూడేళ్ళుగా మరో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన అఖిల్ రెడ్డితో ఆమె ప్రేమలో ఉన్నట్లు సమాచారం. సుమారు ఏడాది క్రితం వీరిద్దరూ విడిపోయారు. ఈ క్రమంలో తీవ్ర మనోవేదనకు గురైన కోమలి, కొన్ని నెలల క్రితం కూడా ఆత్మహత్యకు యత్నించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకోగా, కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అఖిల్ రెడ్డిని విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. తన బాయ్‌ఫ్రెండ్‌తో తిరిగి కలవాలని కోరుకుంటూ తిరుమలకు కాలినడకన వెళ్లిన వీడియోను కోమలి చివరిసారిగా పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ఆమె అభిమానులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# డి.సంజీవయ్య కాలనీ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ పాత కమిటీ రద్దు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: డి.సంజీవయ్య కాలనీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కలమూరి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం డి.సంజీవయ్య కాలనీలోని జరిగిన కమిటీ సమావేశంలో సభ్యుల పేర్లను వెల్లడించారు. నూతన కమిటీలో కలమూరి శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, మధుసూదన రావు, మధు మోహన్, కుమార్, యాదగిరి, మహేందర్, మల్లేష్ లు కమిటీలో సభ్యులుగా ఏర్పడినారు. మార్చి ఒకటవ తేదీన పూరి స్థాయి కమిటీని నియమించనున్నట్లు పేర్కొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నూతన తరం రైల్ పార్శిల్ యాప్ ఆవిష్కరించిన దక్షిణ మధ్య రైల్వే

● నిరంతరాయంగా ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ కై డిజిటల్ ఇ-మార్కెట్ప్లేస్ ● భారతీయ రైల్వేలలో ప్రప్రథమ పార్శిల్ లాజిస్టిక్స్ అప్లికేషన్

● దక్షిణ మధ్య రైల్వే లో సరుకు రవాణా లాజిస్టిక్స్ మార్కెట్పై అధ్యయనం ● దక్షిణ మధ్య రైల్వే - ఐ.ఐ.ఎమ్ , బెంగళూరు మధ్య అవగాహన ఒప్పందం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో 'రైల్ పార్శిల్ లాజిస్టిక్స్'పై ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై, రైళ్ల ద్వారా పార్శిల్లను వాణా చేయడానికి ఎంచుకునే వినియోగదార్లకు ఇంటింటికీ సజావుగా పార్శిల్ బుకింగ్ డెలివరీ సేవలను అందించే సమగ్ర డిజిటల్ ఈ-మార్కెట్‌ప్లేస్ అయిన తదుపరి తరం 'రైల్ పార్శిల్ యాప్'ను ఆవిష్కరించారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్; హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విప్లవాత్మక రైల్ పార్శిల్ యాప్‌ను అమలు చేసిన మొదటి జోన్ గా దక్షిణ మధ్యరైల్వే కావడం చాలా గర్వకారణమని అన్నారు. పార్శిల్ వ్యాపారం భారతీయ రైల్వేలో ఇప్పటివరకు కొనసాగుతుందని, ఇప్పుడు డిజిటల్ పరివర్తన యొక్క కొత్త యుగంలోకి ప్రవేశిస్తోందని ఆయన పేర్కొన్నారు. రైల్ పార్శిల్ యాప్ పార్శిల్ కార్యాలయాన్ని వినియోగదారుల వద్దకు తీసుకువస్తుందని, వివిధ ఫారాలను పూరించడం లేదా పొడవైన క్యూలలో నిలబడవలసిన అవసరాన్ని తొలగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆధునిక యుగంలో, పార్శిల్ బుకింగ్ టాక్సీని బుక్ చేసుకున్నంత సులభం కావాలని, రైలు పార్శిల్ యాప్ దీన్ని సాధ్యం చేస్తుందని ఆయన అన్నారు. ఇది వేగవంతమైన, నమ్మదగిన పార్శిల్ సేవలను అందించే ప్రక్రియను అందజేస్తుందని ; పారదర్శకత, మెరుగైన వినియోగదారుని సౌలభ్యాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ఎండ్-టు-ఎండ్ సజావుగా సేవతో డోర్‌స్టెప్ పికప్ నుండి డోర్‌స్టెప్ డెలివరీ వరకు ఇంటిగ్రేటెడ్ బుకింగ్ , రియల్-టైమ్ పార్శిల్ ట్రాకింగ్ తో పికప్, రైలు రవాణా, డెలివరీ దశలలో నిరంతర వాస్తవ రవాణా స్థితిని తెలుసుకోవచ్చు. ఆటోమేటెడ్ పుష్ నోటిఫికేషన్‌లు తో పార్శిల్ నిర్వహణలోనున్న ప్రతి దశలో కస్టమర్ల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఆటోమేటెడ్ సందేశాలు పంపబడుతాయి. పారదర్శక ఎల్.ఎస్.పిల ఎంపికతో సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి అధికారం ఇవ్వడానికి ఛార్జీలు, సేవా ఎంపికలు, రేటింగ్‌ల ప్రదర్శన. ఆన్‌లైన్ బ్యాంకింగ్, డెబిట్/క్రెడిట్ కార్డులు, యూపిఐ, ఇతర డిజిటల్ మోడ్‌ల ద్వారా సురక్షిత చెల్లింపులు. ప్రప్రథమంగా ఈ యాప్‌ను పైలట్ ప్రాజెక్టు లో భాగంగా , హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై వంటి ఏడు ప్రదేశాలలో ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐ.ఐ.ఎమ్)తో జోన్ వ్యాప్తంగా ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేపట్టడానికి ఒక అవగాహన ఒప్పందం (ఎమ్.ఓ.యూ)పై సంతకం చేసింది. ఎస్.సి.ఎమ్.సి చైర్‌పర్సన్ ప్రొఫెసర్ రాజీవ్ త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక భాగస్వామ్యం కింద, ఐ.ఐ.ఎమ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ (ఎస్.సి.ఎమ్.సి) ద్వారా, నిర్మాణాత్మక డిమాండ్ అంచనా, లోతైన మోడల్ పోటీతత్వ విశ్లేషణ, విస్తృతమైన పరిశ్రమ సంప్రదింపులు , క్షేత్ర సర్వే మరియు మౌలిక సదుపాయాల అంతర అంచనాలకు నాయకత్వం వహిస్తుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఎమ్.ఓ.యూ గురించి ప్రస్తావిస్తూ ఈ చొరవ ఐఐ ఎమ్ బి సరుకు రవాణా వృద్ధి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, రైలు ఆధారిత లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తుందని అన్నారు. 2030 నాటికి 3000 మిలియన్ టన్నుల సరుకు రవాణా లోడింగ్ మిషన్‌ను సాధించాలనే ఆకాంక్షకు ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే స్వాగత ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కె. పద్మజ , దక్షిణ మధ్య రైల్వే ప్రధాన ఆర్థిక సలహాదారు హేమ సునీత కూడా ప్రసంగించారు.

# ఆధిపత్యంతో అమాయకురాలు బలి

● నాగర్‌కర్నూల్‌లో హత్యకు గురైన న్యాయం ● ప్రజాస్వామ్యాన్ని కాటేస్తున్న భూస్వామ్య విషసర్పం ● పాలక పక్షపు అహంకారం

బూట్ల కింద నలిగిపోతున్న రాజ్యాంగ హక్కులు ● ఆధిపత్య కుల గజ్జి అహంకారానికి పసికందు బలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన అమానుష ఘటనపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు నిప్పులు చెరిగారు. సొంత జిల్లాలో శాంతిభద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతను ఎండగడుతూ, ఇది కేవలం నేరం కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థనే ఖూనీ చేయడమని ఆయన మండిపడ్డారు. గుడిలోకి ఎంట్రీ ఫీజు కట్టలేదన్న సాకుతో ఒక రాజక (బీసీ) కుటుంబంపై విచక్షణారహితంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మరణానికి కారణమవ్వడం మన నాగరికతకే మాయని మచ్చ," అని శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో కుల భూస్వామ్యం మళ్ళీ బుసలు కొడుతోంది. అధికారం అండతో అహంకారం తలకెక్కిన మనుషులు సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు," అని విమర్శించారు.

పోలీసులు 'పాలక పక్షపు ప్రైవేట్ సైన్యంగా మారారు స్థానిక పోలీసుల తీరుపై శ్రవణ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంగా మారిందని ఆరోపించారు. ∩

"బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులు, అధికార పక్షానికి చెందిన భూస్వాముల అడుగులకు మడుగులొత్తుతున్నారు. చనిపోయిన పసికందు కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి.. ఎదురు కేసులు పెట్టి వేధించడం పరాకాష్ట. పోలీసులు యూనిఫాం వేసుకున్నారా లేక అధికార పార్టీ కండువాలు కప్పుకున్నారా?" అని నిలదీశారు.

**హోం మంత్రి (ముఖ్యమంత్రి) నేరపూరిత మౌనం..** సొంత జిల్లాలో ఇంత ఘోరం జరిగినా ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడాన్ని శ్రవణ్ తప్పుబట్టారు. ఆధిపత్య అహంకారం విషసర్పంలా మారి ప్రజాస్వామ్యాన్ని కాటేస్తోంది. హోం మంత్రిగా రేవంత్ రెడ్డి గారు పాటిస్తున్న ఈ 'భూస్వామ్య మౌనం' నేరస్థులకు కొమ్ముకాయడమే. మీ జిల్లాలో పసిగుడ్డు ప్రాణం పోతే మీకు సోయి లేదా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎన్‌ఎస్ సెక్షన్ 103 కింద శిక్ష: కుల వివక్షతో సామూహిక దాడికి పాల్పడి హత్యాకాండకు కారణమైన నిందితులపై 103(2) కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. 2. అధికార దుర్వినియోగం చేసిన పోలీసులపై వేటు: బాధితులపై అక్రమ కేసులు పెట్టిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. సెక్షన్ 248 కింద వారిపై విచారణ జరపాలి. బాధితులకు పూర్తి స్థాయి రక్షణ: అగ్రవర్ణ భూస్వాములు, పోలీసుల వేధింపుల నుంచి బాధితుల కుటుంబానికి వెంటనే 'హై-లెవల్ సెక్యూరిటీ' కల్పించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లిస్తూ, వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి. అధికార మదంతో అణగారిన వర్గాల గొంతు నొక్కలేరు. ఈ బూట్ల కింద నలిగిపోవడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా లేదు అని దాసోజు హెచ్చరించారు.

## అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కౌన్సిలర్ పాపిశెట్టి రాము



అమనగల్లు మేజర్ న్యూస్ : మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము కోరారు. మున్సిపాలిటీ పరిధి లోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎగిరి శెట్టి నరసింహ కు చెందిన నాలుగు ఎకరాల పొలంలో సాగు చేసిన మొక్కజొన్న అకాల వర్షానికి దెబ్బతిన్న పంటను నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆంజనేయులు తో కలిసి పరిశీలించి రైతుకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం రాము మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటల వివరాలను వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందే విదంగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు శ్రీను నాయక్, భుజంగం, శ్రీశైలం, నరసింహ, అంజయ్య, హరిబాబు, అనిల్, అంజి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు - శ్రీకాంత్ రెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ : గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న షాబాద్ మండలం జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ రాంచంద్రయ్య(సాక్షి రిపోర్టర్)ను రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పరామర్శించారు. అనంతరం డాక్టర్లను సంప్రదించి వారి ఆరోగ్యం గురించి అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారితోపాటు షాబాద్ మండల జర్నలిస్టులు, తదితరులు రిపోర్టర్ రామచంద్రయ్యను పరామర్శించారు.

## గ్రీన్ కాన్సర్ట్ - జీరో ప్లాస్టిక్ 2040 కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి




గండిపేట్ మేజర్ న్యూస్ : గ్రీన్ కాన్సర్ట్- జీరో ప్లాస్టిక్ 2040 కార్యక్రమాన్ని మంగళవారం శిల్పకళ వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్సింగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె.ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ కాన్సర్ట్ స్వచ్ఛంద సంస్థ వారు మనదేశంలో 2040 నాటికి ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం తీవ్రంగా పెరిగిపోయిందని . ప్రస్తుతం ప్లాస్టిక్ నియంత్రించలేక పోతే భవిష్యత్తులో వాతావరణంలో పెను ప్రమాదాల సంభవించే అవకాశం ఉందని తెలిపారు. జీరో ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు గ్రీన్ కాన్సర్ట్ సంస్థ కు తమ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడించారు.